ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 06.03.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తారు. ఉత్తర కాశీలోని ముఖ్వాలో ఉన్న మా గంగా శీతాకాల పీఠాన్ని ప్రధానమంత్రి సందర్శిస్తారు.

2. దేశంలోని వివిధ ప్రాంతాల సంప్రదాయాలను , భిన్న వారసత్వాన్ని వివిధతా కా అమృత్ మహోత్సవ్ - ప్రదర్శిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

3. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని పరిపాలన భారత్ ప్రయోజనాల దిశగా పయనిస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.

4. ICC ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ లో, నిన్న లాహోర్‌లో జరిగిన 2వ సెమీ ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాపై, న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది.

## PM UTTARAKHAND

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఉత్తరకాశీలోని ముఖ్వాలో ఉన్న మా గంగా శీతాకాల పీఠాన్ని ప్రధానమంత్రి సందర్శిస్తారు. అనంతరం నరేంద్రమోదీ ట్రెక్, బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తారు. హర్షిల్‌లో జరిగే బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ ఏడాది శీతాకాల పర్యాటక కార్యక్రమాన్ని ప్రారంభించింది. గంగోత్రి , యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ లను

ఇప్పటికే వేలాది మంది భక్తులు సందర్శించారు. ఈ కార్యక్రమం మతపరమైన పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థను , పర్యాటక వ్యాపారాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానమంత్రి పర్యటన దృష్ట్యా , ఉత్తరకాశీ జిల్లా యంత్రాంగం హర్షిల్-ముఖ్వాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. కాగా , ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి నిన్న ముఖ్వా, హర్షిల్‌లో ఏర్పాట్లను పరిశీలించారు.

NSD

**DAY PM WEBINAR EMPLOYMENT**

మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఇచ్చినట్టుగానే ప్రజలు , ఆర్థిక రంగం, ఆవిష్కరణలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చినట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. నిన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధిపై బడ్జెట్ అనంతర వెబ్ నార్ లో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఈ విషయం చెప్పారు . విద్యా, నైపుణ్యం, ఆరోగ్య సంరక్షణ అనే మూడు స్తంభాలపై ప్రజల పెట్టుబడులు ఆధారపడతాయని మోదీ అన్నారు . గత దశాబ్ద కాలంలో విద్యా వ్యవస్థ ఎంతగానో రూపాంతరం చెందిందని ప్రధానమంత్రి అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టెలి మెడిసిన్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నట్టు తెలిపారు.

**సౌండ్ బైట్ ... మోదీ**

**NSD**

**PREZ-VIVIDHTA FESTIVAL**

వార్షిక సాంస్కృతిక ఉత్సవం, వివిధ్తా కా అమృత్ మహోత్సవ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ ... దేశంలోని వివిధ ప్రాంతాల వైవిధ్యమైన వారసత్వాన్ని , సంప్రదాయాలను ఈ ఉత్సవం ప్రదర్శిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కళాకారుల విశ్వాసాన్ని పెంచాలని

ప్రజలను కోరారు. ఈ ఎడిషన్‌లో ఐదు వందల మందికి పైగా కళాకారులు , చేనేత కార్మికులు సాంప్రదాయ హస్తకళలు , చేనేత వస్త్రాలతో పాటు ఇత్తడి , చెక్కతో చేసిన కళారూపాలను ప్రదర్శిస్తారని ద్రౌపది ముర్ము తెలిపారు. ఈ ఏడాది ఉత్సవం దక్షిణ భారతదేశంపై దృష్టి సారిస్తోంది. ఇందులో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక , కేరళ, తమిళనాడు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయి. ఈ ఉత్సవాలు ఈరోజు నుంచి ఈనెల 9వ తేదీ వరకు, ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతాయి.

NSD

**MANDAVIYA-WEBINAR**

దేశ సామాజిక భద్రత పరిమితి 24.4 శాతం నుంచి 48.8 శాతానికి రెట్టింపు అయిందని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియ తెలిపారు. ప్రజలలో పెట్టుబడులు పెట్టడం అనే అంశంపై నిన్న బడ్జెట్ అనంతర వెబ్‌నార్ లో మంత్రి ప్రసంగిస్తూ ... దేశానికి ప్రజలే గొప్ప ఆస్తి అని ఉద్ఘాటించారు. పది కొత్త ESIC వైద్య కళాశాలలకు ఆమోదం లభించిందని, మరో 10 కళాశాల కోసం ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. దేశ యువతలో నైపుణ్యాలను పెంచి సాధికారత ను కల్పించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి వివరించారు.

NSD

**JITENDRA-POST BUDGET WEBINAR**

దేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఇన్వెస్టింగ్ ఇన్ ఇన్నోవేషన్‌పై నిన్న బడ్జెట్ అనంతర వెబినార్ లో మంత్రి మాట్లాడుతూ ... 2025-26 కేంద్ర బడ్జెట్‌లో పరిశోధన , అభివృద్ధి, ఆవిష్కరణలకు 20 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ఇది అత్యాధునిక పరిశోధనలు, సాంకేతిక పురోగతులతో పాటు, డీప్-టెక్ రంగాలను నడిపిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

NSD
**TG Intermediate Exams Set No:**

తెలంగాణ ఇంటర్మీడియేట్ పరీక్షల్లో భాగంగా ఈ ఉదయం జరగాల్సిన సెకండ్ ఇయర్ సెకండ్ లాంగ్వేజ్ పేపర్ -II కోసం సెట్ నంబరు -A ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశారు.

------ **MSL**

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి . AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

**JAISHANKAR - TRUMP ADMN**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని పరిపాలన భారత్ ప్రయోజనాలకు సరిపోయే దిశగా పయనిస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. ట్రంప్ పాలనలో అమెరికా విదేశాంగ విధానం మారుతుందని ఊహించామని , ఇది భారత్‌కు అనేక విధాలుగా సరిపోతుందని డాక్టర్ జైశంకర్ అన్నారు. నిన్న సాయంత్రం లండన్‌లోని చతం హౌస్ థింక్ ట్యాంక్‌లో 'భారతదేశం పెరుగుదల - ప్రపంచంలో పాత్ర ' అనే సదస్సులో జై శంకర్ ప్రసంగించారు. మారుతున్న భౌగోళిక రాజకీయ క్రమం , ఇంధనం, సాంకేతికత, కనెక్టివిటీ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ , అమెరికా అధ్యక్షుడి పరిపాలన నిర్ణయాలు భారత్ కు ఆశాజనకంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. కాశ్మీర్‌లో సమస్యల పరిష్కారంపై అడిగిన ప్రశ్నకు జైశంకర్ స్పందిస్తూ ... ఆర్టికల్ 370ని తొలగించడం మొదటి దశ అనీ , వృద్ధి, ఆర్థిక కార్యకలాపాల పునరుద్ధరణ, సామాజిక న్యాయం రెండవ దశ అనీ, అత్యధిక పోలింగ్ శాతంతో ఎన్నికలు నిర్వహించడం మూడవ దశ అనీ అన్నారు. అక్రమంగా ఆక్రమించిన కాశ్మీర్ భూభాగాన్ని పాకిస్తాన్ భారత్ కు తిరిగి ఇచ్చేయాలని ఎదురుచూస్తున్నామని , అది పూర్తయితే కశ్మీర్ సమస్య పరిష్కారమవుతుందని డాక్టర్ జైశంకర్ అన్నారు.

సౌండ్ బైట్ ... జైశంకర్

NSD

**BHUPENDER YADAV-WSDS 2025**

వాతావరణ మార్పులపై పోరాటంలో గ్లోబల్ సౌత్ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర పర్యావరణ , అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ సుస్థిరాభివృద్ధి శిఖరాగ్ర సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ .... అంతర్జాతీయ స్థాయిలో సహకారం, కార్యాచరణను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ వాతావరణ ఎజెండాను నడిపిస్తోందని , ప్రపంచం ఇప్పుడు భారత్ ను అగ్రగామిగా చూస్తోందని మంత్రి ప్రస్తావించారు. 2020 లోనే భారత్ తన హరిత వాయు ఉద్గారాలను 7.93 శాతం తగ్గించిందని భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు.

NSD

**TELANGANA MLC BY ELECTION**

తెలంగాణలో పట్ట భద్రుల MLC ఎన్నికలలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి , కాంగ్రెస్ పార్టీకి చెందిన వి.నరేందర్ రెడ్డిపై 5 వేలకు పైగా ఓట్లతో గెలుపొందారు. కౌంటింగ్ ముగిసే సరికి అంజిరెడ్డికి 97 వేల 880 ఓట్లు వచ్చాయి. నరేందర్ రెడ్డి రెండో స్థానంలో నిలవగా, బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన ప్రసన్న హరికృష్ణ మూడో స్థానంలో నిలిచారు. కాగా, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో విజయం సాధించిన చిన్నమైల్ అంజిరెడ్డిని కేంద్ర మంత్రు లు, జి. కిషన్‌రెడ్డి , బండి సంజయ్ లు అభినందించారు. బీజేపీ అభివృద్ధి రాజకీయాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై తెలంగాణ యువత విశ్వాసం నింపిందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ , తదితరులు ఈవీఎంలపై

అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని , అయితే బ్యాలెట్ పేపర్ల ద్వారా జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని బండి సంజయ్ అన్నారు.

NSD

**CRICKET- ICC CHAMPIONS TROPHY**

ICC ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ లో, లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో నిన్న జరిగిన 2వ సెమీఫైనల్ లో దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ జట్టు 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫైనల్స్ లో అడుగుపెట్టిన న్యూజిలాండ్ ఆదివారం భారత్ తో తలపడుతుంది. న్యూజిలాండ్ 363 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా, దక్షిణాఫ్రికా నిర్ణీత యాభై ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా తరఫున డేవిడ్ మిల్లర్ 100, రస్సీ వాన్ డెర్ 69, కెప్టెన్ టెంబా బావుమా 56 పరుగులు చేశారు. న్యూజిలాండ్ తరఫున కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 3 వికెట్లు తీయగా, మాట్ హెన్రీ , గ్లెన్ ఫిలిప్స్ చెరో 2 వికెట్లు తీశారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 362 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్ చెరో సెంచరీ చేశారు. రచిన్ రవీంద్ర ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు. అంతకుముందు దుబాయ్ లో జరిగిన మొదటి సెమీ-ఫైనల్‌లో భారత్ ఆస్ట్రేలియాపై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది.

NSD

**KHELO INDIA PARA GAMES**

2025 ఖేలో ఇండియా పారా గేమ్స్ ఈనెల 20 నుంచి 27 వరకు న్యూఢిల్లీలో జరుగుతాయని కేంద్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా నిన్న ప్రకటించారు.

**సౌండ్ బైట్ ... మాడంవీయ**

NSD

**ఎండ్ ...**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**SHUKLA MP-I 06.03.2025**

**REV. PM - UTTARAKHAND**

Prime Minister Narendra Modi will visit Uttarakhand **today**. He will perform pooja and darshan at the winter seat of Maa Ganga in Mukhwa. Mr Modi will flag off a trek and bike rally and also address the gathering at a public function in Harsil. The Uttarakhand government has initiated a Winter Tourism programme this year. Thousands of devotees have already visited the winter seats of Gangotri, Yamunotri, Kedarnath, and Badrinath. The programme is aimed to promote religious tourism and boost the local economy, homestays, tourism businesses, among others.

**CB/SAKSHI SINGH/ DEHRADUN/MAIL/DIPENDRA/0424**

**SHUKLA DP-I 05.03.2025**

**DAY PM WEBINAR EMPLOYMENT**

Prime Minister Narendra Modi has said that government has given the same priority to People, Economy and Innovation as much priority it has given to infrastructure and industries in investment. Addressing a Post-Budget Webinar on Employment through video conferencing today, Mr Modi said, the vision of Investment in People stands on three pillars, Education, Skill and Healthcare. He said, today people can see how India's education system is going through a huge transformation after several decades. The Prime Minister said, telemedicine facility is being expanded to all Primary Health Centres. He said, through day-care cancer centres and digital healthcare infrastructure, Government want to take quality healthcare to the last mile. Mr Modi said, the themes of the webinar Investing in People, Economy, and Innovation define the roadmap of Viksit Bharat. He said, many decisions have been taken in this budget to promote domestic and international tourism. The Prime Minister said, 50 destinations across the country will be developed focusing on tourism. He said, giving infrastructure status to hotels in these destinations will increase the ease of tourism and will also boost local employment. Mr Modi said, India will establish National Large Language Model to develop AI capabilities. He said, in this direction, the private sector also needs to be one step ahead of the world. The Prime

Minister said, the world is waiting for a reliable, safe and democratic country that can provide economic solutions in AI. He said, the government has taken several steps in this budget to promote startups. Mr Modi said, a corpus fund of one lakh crore rupees has been passed to promote research and innovation. He said, this will increase investment in emerging sectors with deep tech fund of funds.

Employment generation has been one of the key focus areas of the government. Driven by the vision of the Prime Minister, the government has taken multiple steps to promote job growth and create greater avenues for employment. The deliberations aim at paving the way for sustainable and inclusive growth, leadership in technology and other sectors, and a skilled, healthy workforce working towards realizing the goal of Viksit Bharat by 2047.

**<><>ANUPAM/1345**

**GAURAV EP-I 05.03.2025**

**PREZ-VIVIDHTA FESTIVAL**

President Droupadi Murmu today inaugurated the annual cultural festival, 'Vividhta ka Amrit Mahotsav' at Rashtrapati Bhawan in New Delhi. Addressing the gathering, the President said that the festival celebrates the diverse heritage of different parts of the nation and showcases unique traditions of various regions. President Murmu urged citizens to participate in the event and boost the confidence of the artisans. The President further added that in this edition, more than five hundred artisans and weavers will be showcasing traditional handicrafts and handlooms, as well as intricate brass and wooden crafts.

**[S/B- DROUPADI MURMU]**

This year, the festival is focusing on South India, featuring the five states of Karnataka, Kerala, Tamil Nadu, Telangana, and Andhra Pradesh, along with Lakshadweep and Puducherry. She mentioned that over four hundred artists will be presenting folk and classical dance and music forms, bringing South India's cultural essence to life. The first edition, which was held last year, focused on North-East India and received an overwhelming response, with more than 1.3 lakh visitors and over 1 crore rupees in sales for artisans. The festival will be open to the public from tomorrow until the 9th of

this month. The timings are 10:00 AM to 8:00 PM.

**<><><>PRIYA/PALLAVI/1904 HRS**

**GAURAV EP-I 05.03.2025**

**JITENDRA-POST BUDGET WEBINAR**

Science and Technology Minister Dr. Jitendra Singh today said that the government is committed to making India a global innovation hub. Speaking at the concluding session of the Post-Budget Webinar 2025 on "Investing in Innovation," the Minister said that 20 thousand crore rupees allocated for Research, Development, and Innovation in the Union Budget 2025-26. He said it will drive cutting-edge research and technological advancements, particularly in deep-tech sectors. He further asserted that India achieved global rank 3 in startups in the last decade. Dr. Singh mentioned that the nation has made significant strides in innovation, with patent grants increasing 17 times since 2014 and the position in the Global Innovation Index rising from 81st to 39th among 133 economies. The Minister added that India's agricultural security is also receiving a boost, with India's National Gene Bank being the second-largest globally and preserving over 4.7 lakh accessions of around 2,147 species. Dr. Singh underscored that these initiatives will strengthen the country's innovation ecosystem and encourage private sector investments in critical domains like semiconductor manufacturing, artificial intelligence, 5G, and quantum computing.

**<><><>PRIYA/2003 HRS**

**GAURAV EP-I 05-03-2025**
**BHUPENDER YADAV-WSDS 2025**

Union Environment, Forest, and Climate Change Minister Bhupender Yadav today underscored the critical role of the Global South in the fight against climate change. Addressing the World Sustainable Development Summit 2025 in New Delhi, the Minister called for increased collaboration, ambition, and action at the international level. Mr. Yadav further asserted that the Global South is driving the climate agenda, and the world now looks to India as a leader. He mentioned that in 2020 alone, India slashed its greenhouse gas emissions by 7.93 percent. He reaffirmed the country's

commitment to global sustainability with transformative global initiatives like the International Solar Alliance, the Coalition for Disaster Resilient Infrastructure, and Mission Lifestyle for Environment.

**<><><>PRIYA/2014 HRS**

**SHUKLA MP-I 06.03.2025**

**TELENGANA MLC BYE ELECTION**

In a setback to the ruling Congress party in Telangana, the Bharatiya Janata Party (BJP) wrested Medak-Nizamabad-Adilabad-Karimnagar graduates' segment MLC seat. BJP candidate Chinnamail Anji Reddy emerged the winner by over 5,000 votes over his nearest competitor V. Narender Reddy of the Congress party during the counting of second preference votes. At the end of the counting, Anji Reddy polled 97,880 votes. Narender Reddy finished second while Prasanna Harikrishna of the Bahujan Samaj Party (BSP) was in third place. Out of 56 candidates, 53 were already eliminated in the second preference round. The counting of second-preference votes was taken up after no winner emerged in the first-preference votes. The MLC election was held on February 27 in the preferential voting system through ballot papers. The seat was held by senior Congress leader and former minister T. Jeevan Reddy. BJP won two out of three MLC seats for which elections were held on February 27. BJP-backed candidate Malka Komaraiah won the election from Medak-Nizamabad-Adilabad-Karimnagar teachers' constituency.

Meanwhile, Union Minister for Coal and Mines and state BJP president G. Kishan Reddy has congratulated Anji Reddy on winning graduates' seat. He said that the youth of Telangana have reposed their trust in the developmental politics of BJP and the leadership of Prime Minister Narendra Modi. This is yet another testament to the growing popularity of BJP in Telangana, he added. Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar celebrated BJP's victory in Karimnagar. He said that the Congress government's countdown has started. Bandi Sanjay said, Congress leader Rahul Gandhi and others have been expressing doubts about EVMs but the BJP has won the elections held through ballot papers.

**CB/IANS/0415**

**SHUKLA MP-II 06.03.2025**

**JAISHANKAR - TRUMP ADMN**

External Affairs Minister S Jaishankar has said that the US administration under President Donald Trump is moving towards multipolarity which suits India's interests. Dr Jaishankar said that the United States' foreign policy shift under President Trump was expected and it suits India in many ways. External Affairs Minister was addressing a session titled 'India's rise and role in the world' at the Chatham House think tank in London yesterday evening. Dr Jaishankar is on a six-day visit to the UK and Ireland. Citing the shifting geopolitical order, energy, tech and connectivity initiatives, External Affairs Minister said that several priorities of US President and his administration are promising for India. On the issue of tariffs, he noted that Commerce and Industry Minister Piyush Goyal is currently in Washington to discuss a bilateral trade pact.

Responding to a question on resolving issues in Kashmir, Dr Jaishankar said removing Article 370 was step number one, restoring growth and economic activity and social justice in Kashmir was step number two, and holding elections with a very high turnout was step number three. He said, India is waiting for the return of the stolen part of Kashmir which is under illegal Pakistani occupation. When that is done, Kashmir issue will be solved, he said.

On China, Dr Jaishankar noted some positive movement since October 2024, including the opening of the Mount Kailash pilgrimage route in Tibet.

**Various Sources/0538**

**SHUKLA MP-I 06.03.2025**

**MANDAVIYA-WEBINAR**

Union Minister for Labour and Employment Dr. Mansukh Mandaviya has said, India’s social security coverage has doubled from 24.4 percent to 48.8 percent. Addressing the post-budget webinar on the theme ‘Investing in People’, the Minister emphasized that a nation's greatest asset is its people. He added that ten new Employees' State Insurance Corporation (ESIC) medical colleges have been approved, with plans for 10 more in the pipeline. The Minister outlined the government’s mission to skill and empower India’s youth, ensuring that Indian talent makes a global impact. Dr. Mandaviya

presented data underscoring the success of employment initiatives, revealing that 17.1 crore jobs were created between 2014-24, including 4.6 crore in the past year alone. He further highlighted the roadmap for Viksit Bharat by 2047. Mr. Mandaviya stated that investing in people is not just an economic decision but a social, moral, and cultural commitment toward an educated, healthy, and empowered society.

**CB/AKSHIT/0410**

**SHUKLA MP-II 06.03.2025**

**CRICKET- ICC CHAMPIONS TROPHY**

In the ICC Champions Trophy 2025, New Zealand set up the summit clash with India after beating South Africa by 50 runs in the 2nd semifinal at Gaddafi Stadium in Lahore last night. Chasing the highest-ever target of 363 runs in the tournament's history set by New Zealand, South Africa managed to score 312 for 9 in the stipulated 50 overs. For South Africa, David Miller remained unbeaten with 100 runs, followed by Rassie van der Dussen 69 runs and skipper Temba Bavuma 56 runs. For New Zealand, skipper Mitchell Santner scalped 3 wickets while Matt Henry and Glenn Phillips took 2 wickets each. Earlier, opting to bat first, New Zealand piled up 362 runs for six wickets in the stipulated 50 overs. Rachin Ravindra and Kane Williamson struck centuries. Ravindra scored 108 off 101 balls, while Williamson made 102 off 94. For South Africa, Lungi Ngidi took three wickets, while Kagiso Rabada claimed two, and Wiaan Mulder picked up one. Rachin Ravindra was declared Player of the Match. On Tuesday, India stormed into the final of the tournament, beating Australia by four wickets in the first semi-final in Dubai.

**CB/NET/0423**